# చక్కని ఇంగ్లీష్
# సులభంగా నేర్చుకోండి

(గ్రామరు మరియు తెలుగు
ఉచ్ఛారణలతో సులభంగా ఇంగ్లీషు
మాట్లాడండి, వ్రాయండి)

గాజుల సత్యనారాయణ


We have made many efforts to present this bok without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.

# index

Alphabet ఇంగ్లీషు వర్ణమాల 5
తెలుగు వర్ణమాల ఇంగ్లీషులో ఈ విధంగా ఉంటుంది 7
Word Formation - పదాల నిర్మాణం 7
Parts of Speech - భాషాభాగములు 8
Vocabulary - పదజాలము 10
Human Body - మానవ శరీరము 10
Provisions - సరుకులు 12
Foods - ఆహార పదార్థములు 14
Diseases - వ్యాధులు 17
Relationship - బంధుత్వములు 22
Fruits - పండ్లు 27
Occupations & Professions - వృత్తులు 28
Vegetables - కూరగాయలు 35
Animals, Insects Etc., - జంతువులు, క్రిమికీటకాలు 37
Flowers - పుష్పములు 40
Ornaments - ఆభరణములు 41
Gems - రత్నాలు 42
Spices సుగంధ ద్రవ్యములు 43
Instruments - పరికరములు 43

| | |
|---|---|
| Musical Instruments - సంగీత పరికరాలు | 44 |
| Places - స్థలములు | 45 |
| Birds - పక్షులు | 51 |
| Silent Letters (సైలెంట్ లెటర్స్) పలకని అక్షరములు | 56 |
| Polite Expressions - మర్యాదగా మాట్లాడడం | 59 |
| Spelling Rules- స్పెల్లింగ్ నియమాలు | 62 |
| స్పెల్లింగ్ విషయంలో ఇబ్బంది పెట్టే పదాలు | 65 |
| Singular, Plural Numbers - ఏక వచనము, బహువచనములు | 70 |
| Noun, Gender - నామవాచకము, లింగభేదము | 74 |
| Articles - ఉపపదాలు | 80 |
| Prepositions - విభక్త్యర్థకములు | 85 |
| Diminutives - సూక్ష్మార్థక నామవాచక పదములు | 92 |
| Verb - క్రియ | 95 |
| Common Words - సాధారణ పదములు | 122 |
| Direct and Indirect Speeches - ప్రత్యక్ష భాషణ మరియు పరోక్ష భాషణ | 123 |
| Tenses (టెన్సెస్) - కాలాలు | 134 |
| Apostrophe - అపోస్ట్రోఫీ | 155 |
| Active Voice and Passive Voice - కర్త్రర్థకము మరియు కర్మార్థకము | 157 |
| Degrees of Comparison | 164 |
| Conjunction - సముచ్చయము | 172 |
| Short Questions - స్వల్ప ప్రశ్నలు | 173 |

**Short Answers -** స్వల్ప సమాధానాలు 179
**Collective Nouns -** గుంపుల పేర్లు 185
**Question Tags -** ప్రశ్నార్థక లఘు ప్రశ్నలు 187
**Capital Letters-** పెద్ద అక్షరాలు 190
**Synonyms -** పర్యాయపదాలు 191
**Antonyms** - వ్యతిరేక పదాలు 196
**Multiples-**గుణకములు 200
**Proverbs & Sayings -** లోకోక్తులు 201
**Usage of Certain Words and Phrases**
కొన్ని పదాల్ని, పదసముదాయాల్ని ఉపయోగించడం 206
ముఖ్యమైన సంభాషణా పదములు 211
**Punctuation Marks -**విరామ చిహ్నాలు 214
కొన్ని ముఖ్యమైన తెలుగు పదాలు వాటికి సమానమైన ఆంగ్లపదాలు 215
నిత్యజీవితంలో మనం మాట్లాడే కొన్ని తెలుగు వాక్యాలకు ఆంగ్ల అనువాదములు 227



# ALPHABET - ఇంగ్లీషు వర్ణమాల

ఇంగ్లీషు భాషలో 26 అక్షరాలు ఉన్నాయి. వీటిని **alphabet** (ఆల్ఫబెట్) అంటారు. తెలుగులో వర్ణమాల అంటారు. ఇవి 4 రకాలు. **Print letters** (అచ్చు) అక్షరాలు రెండు రకాలు, రాయటానికి **(Script)** అక్షరాలు రెండు రకాలు ఉన్నాయి. ఇవి **Capital letters** మరియు **Small letters** లలో ఉంటాయి.

## 1వ - బడి అక్షరములు (పెద్ద అక్షరములు) (Capital Letters)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఎ | బి | సి | డి | ఇ | ఎఫ్ | జి |
| **A** | **B** | **C** | **D** | **E** | **F** | **G** |
| హెచ్ | ఐ | జె | కె | ఎల్ | ఎం | ఎన్ |
| **H** | **I** | **J** | **K** | **L** | **M** | **N** |
| ఓ | పి | క్యు | ఆర్ | ఎస్ | టి | యు |
| **O** | **P** | **Q** | **R** | **S** | **T** | **U** |
| వి | డబ్ల్యు | ఎక్స్ | వై | జడ్ | | |
| **V** | **W** | **X** | **Y** | **Z** | | |

# VOCABULARY - పదజాలము

ఏ భాష మాట్లాడటానికైనా కొన్ని పదాలు నేర్చుకుంటనేనే సందర్భాన్ని బట్టి ఆ పదాన్ని ఉపయోగించి మాట్లాడటానికి వీలవుతుంది. మన దినచర్యలో ఎన్నో పదాలను వాడటం జరుగుతుంది. ఇంగ్లీషు భాషను నేర్చుకోవడంలో ఉపయోగపడే ఎన్నో పదాలు ఇచ్చుట ఇచ్చాము.

## HUMAN BODY - మానవ శరీరము

బాహువు ..................... Arm .......................... (ఆమ్)

చంక ......................... Arm pit ..................... (ఆమ్ పిట్)

ధమని ........................ Artery ...................... (ఆర్టెరీ)

వెన్నెముక .................... Backbone .................. (బాక్‌బోన్)

గడ్డపు జుట్టు .................. Beard ...................... (బియర్డ్)

పొట్ట ......................... Belly ........................ (బెల్లీ)

రక్తము ....................... Blood ....................... (బ్లడ్)

శరీరము ..................... Body ........................ (బాడీ)

ఎముక ....................... Bone ........................ (బోన్)

రొమ్ము ...................... Breast ...................... (బ్రెస్ట్)

పిరుదు ....................... Buttock .................... (బటక్)

కాలిపిక్క ..................... Calf .......................... (కాఫ్)

చెంప ......................... Cheek ....................... (ఛీక్)

వక్షము ....................... Chest ....................... (ఛెస్ట్)

గడ్డము ....................... Chin ......................... (చిన్)

| | | |
|---|---|---|
| అడవిబాతు | Teal | (టీల్) |
| రీవపిట్ట(గోదావరిజిల్లా) | Tern | (టెర్న్) |
| (సీమ)టర్కీకోడి | Turkey | (టర్కీ) |
| చకోరపక్షి | Turtle dove | (టర్టిల్ డొవ్) |
| ఊరపిచ్చుక | Twit-Twat | (ట్విట్‌టాట్) |
| రాబందు | Vulture | (వల్చర్) |
| గిజిగాడు,పసుపుపిట్ట | Weaver bird | (వీవర్ బర్డ్) |

## Dinner - Supper కు తేడా ఉందా?



Dinner - రోజులో భోం చేసే ముఖ్యమైన భోజనం ఇదే అతి పెద్ద భోజనం. భారతీయులకు ఇది రాత్రి భోజనం కావచ్చు. ఎందు కంటే ఉద్యోగాలు, వ్యాపా రాలు చేసేవారు మధ్యా హ్నం అన్ని రకాల పదార్థాలతో భోజనం చేయకపోవచ్చు. Western Countries లో ఇది సాయంత్ర భోజనం.

Supper పాశ్చాత్యులకు Regular Meal కాదు. అంటే వారు రోజూ తీసుకోరు. సాయంత్రమే వారు Dinner తీసుకుంటారు కాబట్టి రాత్రిళ్ళు వారు ఎక్కువసేపు మేల్కొని ఉంటే, అప్పుడు ఆకలివేస్తే అప్పుడు వారు స్వల్పంగా తీసుకునే ఆహారమే Supper. మనకు రాత్రి భోజనమే Dinner కాబట్టి ఇక Supper ఉండదు.

**ఫోనులో మాట్లాడేటప్పుడు మనకి సరిగా వినపడకపోతే :**

(a) Pardon. (b) Beg your pardon.

**ఎవరినైనా కలవవలసి వచ్చినప్పుడు వారు గదిలో మాట్లాడుతూ ఉంటే మనం లోపలికి వెళ్లడానికి :**

May I come in Sir / Madam ?

**వారు తిరిగి ఇచ్చే సమాధానం :**

(a) of course (b) certainly (c) It's alright.

**మనం ఆలస్యంగా వస్తే :**

(a) Sorry for the delay

(b) Excuse me for the delay.

**నన్ను కొంచెం మాట్లాడనిస్తారా?**

Will you please allow me to speak ?

**కొంచెం నెమ్మదిగా మాట్లాడతారా?**

Will you please talk slowly ?

## Restaurant కు Hotel కు తేడా ఉంది

Hotel అంటే Lodge అంటే బస చేసే సదుపాయంతో ఉండే భోజన ఫలహారశాల.

Restaurant అంటే భోజన ఫలహారశాల మాత్రమే. ఇందులో బస సదుపాయం ఉండదు.



# స్పెల్లింగ్ విషయంలో ఇబ్బంది పెట్టే పదాలు

స్పెల్లింగ్ విషయంలో మనల్ని ఇబ్బంది పెట్టే పదాలు ఇంగ్లిష్‌లో చాలానే వున్నాయి. వాటిలో కొన్ని తెలుగు అర్థాల వివరణలతో

| | |
|---|---|
| Adapt | తగిన విధముగా మార్చుడము |
| Adopt | దత్తత తీసుకొను |
| Adept | నైపుణ్యము, నేర్పరితనము |
| Adivise | (సలహా) క్రియా పదంగా ఉపయోగించాలి |
| Adivice | (సలహా) వ్యాకరణ పరంగా నామవాచకం అవుతుంది |
| Altar | ప్రార్ధనా స్థలంలో వుండే దైవ పీఠం |
| Alter | మార్పు |
| All ready | సర్వ సన్నద్ధంగా ఉండటం |
| Already | అప్పటికల్లా |
| Antic | ఇతరులకు నవ్వు తెప్పించే విధంగా ప్రవర్తించడం |
| Antique | పురాతన వస్తువు |
| Artist | ఏదైనా కళలో నైపుణ్యం వున్న వ్యక్తి |
| Artiste | ఏదైనా కళను ఇతరులకు అందించి money తీసుకునే వ్యక్తి |
| Baby | పిల్లవాడు/పాప |
| Bobby | అవివేకి |
| Bald | బట్టతల |
| Bold | ధైర్యము |
| Ball | బంతి |
| Bawl | అరుపు |

| | |
|---|---|
| opposite | ఎదురెదురు |
| apposite | తగిన |
| pal | మిత్రుడు |
| pall | శవపేటికపై కప్పే గుడ్డ |
| peace | శాంతి |
| piece | ముక్క |
| pet | పెంపుడు జంతువు |
| pat | మెచ్చుకోలుగా భుజం తట్టుట |
| roe | ఓ రకమైన జింక |
| row | వరుస |
| urgent | త్వరగా |
| argent | వెండి |

## Once, twice, thrice.. అనవచ్చా?



Once అంటే ఒకసారి; Twice అంటే రెండుసార్లు, Thrice : Modern English లో Thrice లేదు. దానికి బదులుగా Three times అంటారు. అలాగే ఎన్ని సార్లనా ఆ సంఖ్యలో అన్ని Times అంటారు. ఉదాహరణకు four times, seven times, ten times ... etc.

# DIRECT AND INDIRECT SPEECHES
# ప్రత్యక్ష భాషణ మరియు పరోక్ష భాషణ

ఒకరు చెప్పిన మాటలను విని, ఆ మాటలను మరొకరికి చెప్పుట అన్నది సర్వ సాధారణము. ఇలా చెప్పుటను ఆంగ్లభాషయందు Direct Speech (ప్రత్యక్ష భాషణము) Indirect speech (పరోక్ష భాషణము) అని రెండు విధములుగా ఉంటుంది.

ఒకరు చెప్పిన మాటలను ఎలాంటి మార్పు లేకుండ మరల చెప్పినయెడల అది Direct Speech అగును.

1. Rama said, "I am going to school".
2. My teacher said to me, "Read your lessons every day".
3. Your father said to the little girl, "What is your name?"

ఒకరె చెప్పిన మాటలను కొంత మార్పు చేసి అదే అర్థము వచ్చునట్లు మరొకరు చెప్పిన ఎడల Indirect speech లేక Reported Speech అగును.

1. Rama said that he was going to school. (Indirect)
2. My teacher advised me to read my lessons every day. (Indirect)
3. Your father asked the little girl what her name was. (Indirect speech)

Direct Speech లోని వాక్యములను Indirect Speech లోనికి మార్చుటకు ఈ క్రింద కొన్ని general rules ఇవ్వబడినవి.

| | | | |
|---|---|---|---|
| Saint (సెయింట్) సాధువు | × | Sinner (సిన్నర్) పాపాత్ముడు |
| Servant (సర్వెంట్) నౌకరు | × | Master (మాస్టర్) యజమాని |
| Sharp (షార్ప్) పదునైన | × | Blunt (బ్లంట్) మొద్దుబారిన |
| Smile (స్మైల్) చిఱునవ్వు నవ్వుట | × | Frown (ఫ్రౌన్) కోపగించుట |
| Strange (స్ట్రేంజ్) తెలియని | × | Familiar (ఫెమిలియర్) తెలిసిన |
| Vague (వేగ్) అస్పష్టమైన | × | Definite (డెఫినిట్) స్పష్టమైన |
| Victory (విక్టరీ) విజయము | × | Defeat (డిఫీట్) అపజయము |
| Virtue (వర్ఛ్యూ) సుగుణము | × | Vice (వైస్) దుర్గుణము. |
| Early (ఎర్లీ) త్వరగా | × | Late (లేట్) ఆలస్యంగా |
| Clean (క్లీన్) శుభ్రంగా | × | Dirty (డర్టీ) మురికిగా |
| Empty (ఎమ్టీ) ఖాళీగా | × | Full (ఫుల్) నిండుగా |



## KNOWLEDGE జ్ఞానము

చదవటంవల్ల, ఇతర సాధనాలవల్ల మనం తెలుసుకున్న విషయ పరిజ్ఞానము.

## WISDOM వివేకము

మనకున్న అనుభవంతో, విజ్ఞానంతో తెలివైన నిర్ణయాలు తీసుకునే శక్తి.



The pen is on the table.

పెన్ను టేబుల్ మీద ఉన్నది.

(ఇచ్చట పెన్నుకు చలనం లేక నిలకడ స్థితిలో టేబుల్‌పై ఉన్నది).

Upon అనే Preposition కు కూడా పైన, మీద అనే అర్థములులో ఉపయోగిస్తారు. అయితే ఇచ్చట వస్తువుకుగాని, జంతువు మొదలైన వాటికి కదలికలో ఉన్నప్పుడు upon ను ఉపయోగిస్తాము.

The monkey jumped upon the mango tree.

కోతి మామిడి చెట్టుపైనుండి దుమికినది.

(ఇచ్చట కోతి నిశ్చలంగా లేదు. చెట్టుపైనుండి దుమికినది)

## One of

చాలా వస్తువులు లేదా చాలామంది వ్యక్తులున్నప్పుడు వాటిలో లేదా వారిలో ఒకరిని గురించి చెప్పాల్సి వచ్చినప్పుడు One Of ను ఉపయోగిస్తాము.

Srinu is one of my best friends.

శ్రీను నాకున్న మంచి స్నేహితులలో ఒకడు.

**Keep Company** (to be in association with)

**స్నేహముగా ఉండు**

It is always god if one keeps company with good people.

మంచివాళ్ళతో స్నేహముగా ఉండుట ఎప్పుడూ మంచిదే.



# నిత్యజీవితంలో మనం మాట్లాడే కొన్ని తెలుగు వాక్యాలకు ఆంగ్ల అనువాదములు

★ నేను దేవుడు ఉన్నాడని నమ్ముతాను

I believe in God.

★ నేనే ఆలస్యం. అతడు నాకంటే ఆలస్యం

I came late. He came still later

★ నలుగురిలో గట్టిగా తేల్చకు

Don't belch in public.

★ నీవు అక్కడికి వెళ్ళకూడదు.

You are not supposed to go there

★ నేను తిరిగి వచ్చే వరకు ఇక్కడే కూర్చో.

Sit here till I come back

★ ఇంత హఠాత్తు మార్పు ఎందుకు.

Why this sudden change?

★ నువ్వు నేను నిమిత్తమాత్రులం.

You and I are just instrumental.

★ కూటి కోసం కోటి విద్యలు.

All struggle for a morsel of food.

★ ఇది ఇతరులకు వినిపించకుండా నాతో అన్నాడు.

He said this in an aside.